**సౌ**దామిని గిరిబాబుకిమేనమామ కూతురు! సౌదామినిఅంటే గిరిబాబుకితగని ప్రేమ! ఆమె మీద ఈగ వాలనిచ్చేవాడు కాదు.

పేరుకి తగ్గట్టే గిరిబాబు చిన్న సైజు పర్వతంగా వుంటాడు. ఎర్రగా, బుర్రగా, ఎత్తుగా, ఒత్తైన జుత్తుతో మన్మోహరంగా, మాచకమ్మలకు కూడా మరు లెత్తించేటట్టుంటాడు. అతగాడి కండలు ఇనుప గుండ్లల్లే వుంటాయి, తొడలు రాతి స్తంభాల్లా వుంటాయి.

సన్నగా, తెల్లగా, పొట్టిగా వుండి, అతని భుజం దాకా కూడా రాని సౌదామిని ఓ మినీ మెరుపు తీగలావుంటుంది. నవ్వని ఆ మోవిలో సంపెంగలు రెక్క లిప్పుకుంటాయి! ఆ దేహ కాంతిలో పారి జాతాలు పరిమళిస్తాయి! చిన్నని ఆ శరీరంలో చేమం తలు చిందులేస్తాయి!

పడగలు విప్పిన రెండు నల్లత్రాచులు పెనవేసుకు పోయినట్టుండే ఆమె జడ నడుస్తున్నప్పుడు పిరుదుల మీద దరువులు వేస్తుంటే, ఆ 'జడ కొరడా' దెబ్బలకే, ఆమె పిరదులు ఎక్కడ కందిపోతాయోనని, జడని పైకి మడిచి రిబ్బనుతో కట్టాడొకసారి గిరిబాబు! అబ్బరంగా అబ్బుర పడిపోయింది సౌదామిని!

సౌదామినీ-గిరిబాబూ పక్క పక్కన నడుస్తుంటే మెరుపూ,మేరువూ కలిసినడుస్తున్నట్టుగా వుంటుంది. మనువైన మర్నాడు మొక్కుబడి తీర్చుకోవడానికి మొగుడితో మల్లికార్జునస్వామి గుడికి బయల్దేరింది సౌదామిని! ఏభై మెట్లెక్క ఎగరొప్పుతున్న ఇల్లాలిని చేతుల మీది కెత్తుకున్నాడు గిరిబాబు! సిగ్గుపడుతూనే మొగుడి మెడ చుట్టూ చేతులు వేసి, ఎగిసి పడుతున్న ఎదురొమ్ముల్ని అతగాడి ఛాతీకేసి అదిమి పట్టుకుంది ఆమె! ఆపై అరవైమెట్లూ అలాగే అలాగ్గా ఎక్కేశాడు అతను!

శోభనం రోజున పిన్నత్తగారు పిన్న నవ్వులు నవ్వుతూ 'ఏమయ్యోయే అల్లూడూ! కాస్త జాగ్రత్త!! ఉవగింజ, అప్పడాలకర్రా అని- కొంచెం సుకుమారం!! మరీ నీ బలం అంతా ఉపయోగించి మోటుగా వెయ్యకు శృంగారం! ఫస్తుందది!'' అంది.

అంతా ఘొల్లున నవ్వి, భళ్లున తలుపేశారు.

ఆ క్షణం నుంచీ, ఈ ఐదేళ్ళా ఆమెని ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా, సుకుమారంగా చూసుకుంటున్నాడు అతను!

కాని సౌదామినే అతని గురించి ఏమీ పట్టించుకోదు. అతని కేం కావాలో చూడదు.

గిరిబాబు మంచి భోజన ప్రియుడు! ఏం వున్నా లేకపోయినా, కమ్మని భోజనం వుంటే చాలు! అయితే ఆ విషయంలోనే మరీ నిర్లక్ష్యం సౌదామినికి!!

ఈ ఐదేళ్ళలో వంట వెయ్యడం మాత్రం ఏమాత్రం వంటబ్టలేదు ఆమెకి. ఉప్పులో పప్పేస్తుంది. పప్పులో కాలేస్తుంది. గిన్నె కాలేస్తుంది, తిరగమూత మాడ్చేస్తుంది. అన్నం పప్పులా వండుతుంది. పప్పు-పులుసులా చేస్తుంది. పులుసు దేనిలా తయారవుతుందో ఆ భగవంతుడికి తెలియాలి. రోజూ మరి ఆ దేవుడికి నైవేద్యం పెడుతుంది కదా!

కాని పతి దేవుడికి మాత్రం ఆమె ఇదంతా కావాలని చేస్తున్నట్టనిపించ సాగింది. ఇలా గత ఐదేళ్లుగా, కమ్మని భోజనానికి మొహం వాచిపోయిన గిరిబాబుకి సౌదామిని మీద అనురాగమూ, ఆప్యాయతా సన్నగిల్ల సాగాయి! అయినా పాపం, సన్నగా నైనా గిల్లకుండా సుకుమారంగా చూసుకుంటూనే వున్నాడు.

ఆ రోజు రాత్రి వెర్రి ఆకలితో ఇంటి కొచ్చాడు




గిరిబాబు! మాడిన కూర, ఉడకని అన్నం వడ్డించింది సౌదామిని!

పిచ్చి కోపం వచ్చింది గిరిబాబుకి. ఆమెని చంపే శేయాలని వెర్రి కోపంతో లేచాడు. కాని పేగులో మిగిలిన ప్రేమని చంపుకోలేక పోయాడు. ఒక్క క్షణం ఆలోచించాడు. ప్రేమలోనే ఆమెని చంపాలను కున్నాడు. ఔను! ప్రేమ! అదే సరైన మార్గం!

కడుపులోని ఆకలిని, కడుపు చేసే ఆకలిగా మార్చు కున్నాడు. ఆమెని నడుం పట్టుకుని ఎత్తి మంచం మీద పడేశాడు.

మేనకతో మహిషాసురుడల్లే
రంభతో రావణాసురుడల్లే
ఊర్వశితో ఉపసుందుడల్లే
తిలోత్తమతో త్రిపుర తారకుడల్లే
చెలరేగిపోయాడు.

** ** **

బాగా పొద్దెక్కి, బద్ధకంగా ఒళ్లు విరుస్తూ కళ్లు తెరిచిన గిరిబాబు- గత రాత్రి గుర్తు కొచ్చి ఆత్రంగా చూస్తే ప్రక్కన భార్యలేదు. కంగారుగా మంచం మీంచి లేచి కూర్చుంటున్న అతని కెదురుగా కాఫీ కప్పుతో నిలబడి వుంది.

తెల్లని చీర!
పచ్చని రైక!
ఎర్రని బొట్టు!
నల్లని కాటుక!- ఆ ముఖంలో ఏదో వినూత్న సౌందర్యం!!

అద్భుతంగా ఆమెకేసి చూస్తూ, అప్రయత్నంగా కాఫీ కప్పు చేతిలోకి తీసుకుని, కాఫీ ఒక గుటకవేశాడు! మైగాడ్ మన్మథా! అమృతం!

"ఇదే కాదు, నీ కోసం ఏ క్లాస్ ఇడ్లీలు చేశాను బావా! కొబ్బరి చట్నీ, కారప్పొడి కూడా రెడీ! మధ్యాహ్నం లంచ్..." అంటూ వివరిస్తున్న సౌదామిని తీరు చూసి ఆశ్చర్యంతో ఏదో అనబోయిన గిరిబాబు నోరు నొక్కి, "చూడు మైడియర్ బావా! నో మాటల్స్- నో సుకుమారమ్స్! నన్ను సరిగ్గా చూసుకో! నిన్ను సరిగ్గా చూసుకుంటా! అది చాత్! దట్సాల్!" అని గిరి బాబుని అల్లుకుంది సౌదామిని!!

-విశ్వనాథ పావనిశాస్త్రి